'విక్టోరియా హోం'పై సీఎంవో నజర్!

- 'నమస్తే తెలంగాణ' కథనాలపై ఆరా..
- పూర్వ విద్యార్థుల ఫిర్యాదుపై విచారణకు ఆదేశాలు
- అంశాల వారీగా ఎంక్వయిరీ చేయాలని హుకూం
- నేడు హోమ్‌కు విచ్చేయనున్న అధికారుల బృందం
- వీఎంహోంను సందర్శించిన హానరరీ సెక్రటరీ



నమస్తే ఎఫెక్ట్

హైదరాబాద్, మే6 (నమస్తే తెలంగాణ): విక్టోరియా మెమోరియల్ హోమ్ రెసిడెన్షియల్ స్కూల్ సూపరింటెండెంట్‌పై వెల్లువెత్తుతున్న ఆరోపణలపై ముఖ్యమంత్రి కార్యాలయం ప్రత్యేక దృష్టి సారించింది. సంపూర్ణ విచారణకు స్కూల్ ఉన్నతాధికారులకు సీఎంవో కార్యాలయ అధికారుల నుంచి ఆదేశాలు జారీ అయ్యాయని సమాచారం. విద్యార్హతలు లేకున్నా ప్రమోషన్లను పొంది, 35 ఏళ్లుగా ఒకే చోట విధులు నిర్వర్తిస్తూ, అనుమతుల్లేకుండా విదేశీ పర్యటనలు చేస్తుండడమేగాక, హోంలోని నిజాం సంపదను పక్కదారి పట్టిస్తున్నారని హోం సూపరింటెండెంట్‌పై 20 రోజుల క్రితమే పూర్వవిద్యార్థులు సీఎంవో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఇదే విషయంపై 'నమస్తే తెలంగాణ'లో 'విక్టోరియా హోంలో నయా రూల్' పేరిట ప్రత్యేక కథనాలను ప్రచురించింది. ఈ నేపథ్యంలో సీఎంవో ప్రత్యేక దృష్టిని సారించి సమగ్ర విచారణ జరపాలని నిర్ణయించినట్టు విశ్వసనీయ సమాచారం.

ప్రతీ అంశంపై ఎంక్వయిరీ!

వీఎం హోమ్ సూపరింటెండెంట్‌పై పూర్వ విద్యార్థులు చేసిన ఆరోపణలపై విచారణ చేయాలని సీఎంవో హోం ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసిందని సమాచారం. హోమ్ సూపరింటెండెంట్ లక్ష్మీపార్వతి ఉద్యోగ అర్హతలు, పాస్‌పోర్ట్ తనిఖీ, పదోన్నతులు? వాటికి ఆర్థికశాఖ అనుమతులున్నాయా? లేవా? హోంలోని నిజాంసంపద తదితర అంశాలపై ఆరా తీయాలని ఉన్నతాధికారులకు సీఎంవో ఆదేశాలు జారీ చేసినట్టు తెలిసింది. సెలవులో ఉన్న సూపరింటెండెంట్‌ను కూడా హుటాహుటిన రావాలని ఆదేశించినట్టు సమాచారం. నేడు ఉన్నతాధికారులు ప్రత్యేకంగా హోమ్‌కు వచ్చి విచారణ చేపట్టనున్నట్టు తెలిసింది.

హోమ్‌ను సందర్శించిన హానరరీ సెక్రటరీ

పూర్వ విద్యార్థుల ఫిర్యాదు, పత్రికల్లో కథనాల నేపథ్యంలో వీఎం హోం రెసిడెన్షియల్ స్కూల్ హానరరీ సెక్రటరీ కిషన్ సోమవారం ఉదయం హోంను సందర్శించారు. హోం సూపరింటెండెంట్ సెలవులో ఉండడంతో హోం ప్రిన్సిపల్‌తో పాటు, ఇతర సిబ్బందితో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. లాకర్స్ రిజిస్టర్‌పై సిబ్బంది మధ్య కొనసాగుతున్న వాదులాటపై కూడా ఆరా తీశారు. పర్మినెంట్ రిజిస్టర్ ఎవరి వద్ద ఉంది? తదితర అంశాలపై విచారించగా సిబ్బంది తమకేమీ సంబంధం లేదని తప్పించుకునే ప్రయత్నం చేసినట్టు తెలిసింది. పూర్తి స్థాయి వివరాలను అందించాలని ఆదేశించినట్టు సమాచారం.

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం ఏఎంసీ ఎదుట ఆందోళన చేస్తున్న రైతులు

ధాన్యం కొంటలేరని రైతుల ఆందోళన

కేసముద్రం మార్కెట్‌లో ఘటన

కేసముద్రం, మే 6: మహబూబాబాద్ జిల్లా కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో ఆరు బయట ఉన్న ధాన్యం, మక్కజొన్న కొనుగోలు చేయడం లేదని రైతులు సోమవారం ఆందోళన చేపట్టారు. యాసంగిలో సాగుచేసిన ధాన్యం చేతికంది వస్తుండటంతో విక్రయానికి తీసుకొచ్చి మార్కెట్లోని షెడ్లలో, ఆరు బయట మక్కజొన్న, ధాన్యాన్ని రాశులుగా పోశారు. వ్యాపారులు షెడ్డులో ఉన్న ఉత్పత్తులకే ఈ నామ్ టెండర్ వేసి, మిగిలిన వాటికి వేయకపోవడంతో ఆగ్రహించిన రైతులు ఏఎంసీ ఎదుట ఆందోళన చేపట్టారు. ఆరు బయట ఉన్న వాటిని ముందుగా కొనుగోలు చేయాల్సిన వ్యాపారులు షెడ్లలో ఉన్న వాటిని కొనుగోలు చేయడమేంటని ప్రశ్నించారు. మార్కెట్ కార్యదర్శి అమరలింగేశ్వరావు స్పందిస్తూ, రేపు ఆరు బయట ఉన్న వాటికి టెండర్ వేయిస్తామని తెలుపడంతో రైతులు ఆందోళన విరమించారు.

గాంధీలో 11 ఏండ్ల బాలికకు అరుదైన చికిత్స

హైదరాబాద్ సిటీబ్యూరో, మే 6 (నమస్తే తెలంగాణ): ప్రపంచవ్యాప్తంగా ఐదు లక్షల మందిలో ఒకరికి వచ్చే అరుదైన వ్యాధికి హైదరాబాద్ గాంధీ దవాఖాన వైద్యులు చికిత్స చేసి ఓ బాలిక ప్రాణాలను రక్షించారు. సూపరింటెండెంట్ రాజారావు, పీడియాట్రిక్ విభాగాధిపతి నాగార్జున సోమవారం ఈ వివరాలను వెల్లడించారు. కర్ణాటకలోని నాందేడ్‌కు చెందిన 11 ఏండ్ల బాలిక కొంతకాలంగా నియంత్రణలోకి రాని రక్తపోటు, తలనొప్పి, మైకం,వాంతులతో బాధపడుతుండగా కుటుంబసభ్యులు ఇటీవల గాంధీ దవాఖానకు తీసుకొచ్చారు. పరీక్షించిన వైద్యులు ఆమె 'బైలేటరల్ అడ్రినల్ ఫియోక్రోమోసైటోమా'అనే వ్యాధితో బాధపడుతున్నట్లు నిర్ధారించారు. ఇది బాల్యం నుంచే 'అడ్రినల్ మెడుల్లా' నుంచి ఉత్పన్నమయ్యే అసాధారణ కణితి అని తెలిపారు. ల్యాప్రోస్కోపిక్ ద్వారా కణితిని విజయవంతంగా తొలగించినట్టు తెలిపారు. చికిత్సకు కార్పొరేట్‌లో రూ.15 లక్షలవరకు ఖర్చవుతుందన్నారు.

ఈ నెల 13, జూన్ 4న పెయిడ్ హాలీడేస్:సీఎస్

హైదరాబాద్, మే 6 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికలు, కంటోన్మెంట్ ఉపఎన్నిక నేపథ్యంలో ఈ నెల 13న ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులకు, ఫలితాల విడుదల రోజైన జూన్ 4న కౌంటింగ్ విధుల్లో ఉన్న సిబ్బందికి, కౌంటింగ్ నిర్వహిస్తున్న విద్యాలయాలు, కాలేజీల సిబ్బందికి వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేసినట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సోమవారం వెల్లడించారు. ఈ మేరకు కలెక్టర్లు, ఎన్నికల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

సమాచారహక్కు అధికారుల మార్పు

హైదరాబాద్, మే 6(నమస్తే తెలంగాణ): రోడ్డు రవాణా, భవనాల(ఆర్‌అండ్‌బీ) శాఖలోని సమాచారహక్కు అధికారుల్లో స్వల్ప మార్పులు చేస్తూ సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. కొత్త నియామకాల ప్రకారం ఆర్‌అండ్‌బీ శాఖ సంయుక్త కార్యదర్శి ఎస్ హరీశ్, అదనపు కార్యదర్శి టీ రామస్వామి, ఉప కార్యదర్శి వై శోభారాణి మొదటి అప్పిలేట్ అథారిటీగా వ్యవహరిస్తారు. వీరితో పాటు ఆర్ శ్రీనివాస్, కే నాగేశ్వరరావు, పీ ప్రసన్నలక్ష్మి, ఆర్ శోభన్‌బాబు, ఎం సంధ్యారాణి పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లుగా, మరో 17 మందిని సహాయక పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులుగా నియమించారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
దమ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చు.

టెండరు ప్రకటన నం. C/SG/C/36/5/394 తేది: 03.05.2024 PUB/0416

భారత రాష్ట్రపతి తరపున డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్ (ప్రాజెక్ట్స్), దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు దిగువ పని కొరకు 08.06.2024న 14.00 గంటల వరకు ఇ-టెండర్లు (ఓపెన్) కోరుచున్నారు.

క్ర.సం. 1, టెండరు నం. C/SG/C/36/5/394 పని వివరణ: దక్షిణ మధ్య రైల్వేలోని గుంతకల్ డివిజన్ నందలూరు-రేణిగుంట జంక్షన్ సెక్షన్‌లో ఏబీఎస్ ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ సిస్టమ్ ఏర్పాటు కొరకు సమగ్ర సిగ్నలింగ్ మరియు టెలికమ్యూనికేషన్ పనులు. పూర్తిచేయు కాలం: 540 రోజులు.
పై పనుల యొక్క పని పూర్తి వివరణ, టెండరు నిబంధనలు, అర్హత ప్రమాణం మరియు వివరాలు, టెండరు డాక్యుమెంటు డౌన్‌లోడింగ్‌తోపాటు అన్ని వివరాల కొరకు భారత ప్రభుత్వ టెండరు పోర్టల్ వెబ్‌సైట్ www.ireps.gov.in దర్శించగలరు.

డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్ (ప్రాజెక్ట్స్), సికింద్రాబాద్

టెండరు నం.GTL-EM-06-2024-25 తేది: 03-05-2024 PUB/0417

భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తూ సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ నిర్వహణ/ గుంతకల్ వారు దిగువ పనుల కొరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

టెండరు నం. GTL-EM-06-2024-25, పని పేరు: GTL డివిజన్: డివిజనల్ రైల్వే హాస్పిటల్ మరియు DRM ఆఫీస్ కొరకు అడ్రసబుల్ ఫైర్ అలారం సిస్టం ఏర్పాటు. సుమారు విలువ : రూ. 62,06,609.80, ముగింపు తేది మరియు సమయం : రూ. 27.05.2024న 15.00 గం.వరకు.

టెండరు బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కొరకు http://www.ireps.gov.inకు లాగిన్ కండి. టెండరుకు ఏదైనా సవరణ ఉంటే, అది ఆన్‌లైన్‌లో మాత్రమే జారీచేయబడును. టెండరు డాక్యుమెంట్‌ను http://www.ireps.gov.in నుండి టెండరుదారులు ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

గమనిక: ఈ ఇ-టెండరులో పాల్గొనుటకు/ బిడ్ వేయుటకు, టెండరుదారు చెల్లుబాటైన DSC (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్) కలిగి ఉండాలి.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (నిర్వహణ), గుంతకల్

బహిరంగ ఇ-టెండర్ ప్రకటన నం. B/E. EGS/03/2024-25 తేది:02.05.2024 PUB/0418

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున క్రింది సంతకందారు దిగువ తెలిపిన తేదీలలో 15.00 గం.ల వరకు ఇ-టెండరు కోరుతున్నారు.

క్ర.సం.1. టెండరు నం.: B/E.29/I/EGS/05/24-25, తేది: 02.05.2024 పనిపేరు: BZA డివిజన్: BZA స్టేషన్ వద్ద అనుబంధిత పంపింగ్ అరేంజ్‌మెంట్లు మరియు కోచ్ నీటి సరఫరాకు గుంటూరు వెల్‌కి అనుసంధానం చేయుట కొరకు పైప్‌లైన్ యొక్క మరమ్మతులు-పంపింగ్ మరియు ఎలక్ట్రికల్ అరేంజ్‌మెంట్లు. టెండరు విలువ: రూ. 3743729.50/-, బయానా/బిడ్ సెక్యూరిటీ: రూ. 74900/- పూర్తిచేయు కాలం: 6 నెలలు టెండరు డాక్యుమెంట్ ధర: లేదు, ముగింపు తేది: 23.05.2024

కాగోరు టెండరుదార్లు ఏదైనా టెండరు కోసం ఏవేని మార్పులు/సవరణ గమనించుటకు టెండరు ముగింపు తేదికి ముందు వెబ్‌సైట్ "www.ireps.gov.in" చూడవలసినదిగా సూచించడమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్, (ఎలక్ట్రికల్), విజయవాడ

నం. NW/148/WIII/ టెండరు ప్రకటన/2024-25 తేది: 03.05.2024 PUB/0420

ఇప్పటికే టెండరు వివరాలు www.ireps.gov.in వద్ద అప్‌లోడ్ చేయబడినవి.

క్ర.సం.01: టెండరు నం. T-2024-25-3-012, అధారిటీ: Sr. DEN/Co-Ord, పని వివరాలు: NED డివిజన్: J : BDU, J, SVD, KODI, RNE, PTU, UPR, SCO, SELU, DGPP, MVO, DAV & PG: ADEN/J సెక్షన్‌లో ఒక సంవత్సర కాలవ్యవధి కోసం రైల్వే OH ట్యాంకులలోకి పంపింగ్‌తో సహా ప్రైవేట్ ఏజెన్సీలచే రోడ్డు ట్యాంకర్ల ద్వారా త్రాగునీటి సరఫరా మరియు రవాణా. టెండరు విలువ రూ. 9134473.38 బయానా : రూ. 182700.00, టెండరు ఫారం ధర : రూ. 0, పూర్తి చేయు కాలం: పన్నెండు నెలలు.

క్ర.సం.02: టెండరు నం. T-2024-25-3-013, అధారిటీ: Sr. DEN/Co-Ord, పని వివరాలు: ADEN/AWB, ADEN/J & ADEN/PAU అధికార పరిధుల క్రింద RUB's నిర్వహణ యొక్క ఏర్పాటు. టెండరు విలువ రూ. 8989973.09 బయానా : రూ. 179800.00, టెండరు ఫారం ధర: రూ. 0, పూర్తి చేయు కాలం: ఆరు నెలలు.

క్ర.సం.01: టెండరు నం. T-2024-25-3-012, అదే తరహా పని (50 లక్షలకు పైగా వ్యయం కొరకు): ఏవైనా సివిల్ ఇంజినీరింగ్ పనులు (ట్రాక్ పనులు/జోనల్ పనులు మినహా)

క్ర.సం.02: టెండరు నం. T-2024-25-3-013, అదే తరహా పని (50 లక్షలకు పైగా వ్యయం కొరకు): జోనల్ పనులు మినహా ఏదైనా సివిల్ ఇంజినీరింగ్ పని.

పై టెండరు ముగింపు తేది: 27.05.2024న 15.00 గం.లకు.

సీనియర్ DEN/వెస్ట్/నాందేడ్

ఇ-టెండరు కోరుతూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా) PUB/0419

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, కన్‌స్ట్రక్షన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు ఇ-టెండరు కోరుతున్నారు.

క్ర.సం. 01, NIT No.E29CTrDSC_03-2024-25, తేది: 04.05.2024, పనిపేరు: దక్షిణ మధ్య రైల్వేలోని సికింద్రాబాద్ డివిజన్‌పై సికింద్రాబాద్-భువనగిరి సెక్షన్ (డబుల్ లైన్)లో ఫీడర్ మరియు ఎర్తింగ్ పనులతో ప్రస్తుతమున్న 1x25 KV సిస్టంను 2x25 KV AT ఫీడింగ్ సిస్టంగా OHE స్థాయి పెంపుదల యొక్క రూపకల్పన, సరఫరా, స్థాపన, పరీక్షించుట మరియు పని చేయించుట. అంచనా వ్యయం: రూ. 34,72,05,401/-. బయానా/ బిడ్ సెక్యూరిటీ: రూ. 18,86,000/-. డాక్యుమెంట్ ధర: ఆన్‌లైన్ టెండరు డాక్యుమెంట్ ఉచితముగా డౌన్‌లోడ్ చేసుకోగలరు. పూర్తిచేయు కాలం: 09 నెలలు, బిడ్డింగ్ విధానం: రెండు ప్యాకెట్ల విధానం, ముగింపు తేది: 28.05.2024న 15.00 గం.వరకు

క్ర.సం. 02, NIT No.E29CTrDSC_04-2024-25, తేది: 04.05.2024, పనిపేరు: దక్షిణ మధ్య రైల్వేలోని సికింద్రాబాద్ డివిజన్‌పై భువనగిరి-జనగాం సెక్షన్ (డబుల్ లైన్)లో ఫీడర్ మరియు ఎర్తింగ్ పనులతో ప్రస్తుతమున్న 1x25 KV సిస్టంను 2x25 KV AT ఫీడింగ్ సిస్టంగా OHE స్థాయి పెంపుదల యొక్క రూపకల్పన, సరఫరా, స్థాపన, పరీక్షించుట మరియు పని చేయించుట. అంచనా వ్యయం: రూ. 28,65,54,306/-. బయానా/ బిడ్ సెక్యూరిటీ: రూ. 15,82,800/-. డాక్యుమెంట్ ధర: ఆన్‌లైన్ టెండరు డాక్యుమెంట్ ఉచితముగా డౌన్‌లోడ్ చేసుకోగలరు. పూర్తిచేయు కాలం: 09 నెలలు, బిడ్డింగ్ విధానం: రెండు ప్యాకెట్ల విధానం, ముగింపు తేది: 28.05.2024న 15.00 గం.వరకు

క్ర.సం. 03, NIT No.E29CTrDSC_05-2024-25, తేది: 04.05.2024, పనిపేరు: దక్షిణ మధ్య రైల్వేలోని సికింద్రాబాద్ డివిజన్‌పై జనగాం - కాజీపేట సెక్షన్ (డబుల్ లైన్)లో ఫీడర్ మరియు ఎర్తింగ్ పనులతో ప్రస్తుతమున్న 1x25 KV సిస్టంను 2x25 KV AT ఫీడింగ్ సిస్టంగా OHE స్థాయి పెంపుదల యొక్క రూపకల్పన, సరఫరా, స్థాపన, పరీక్షించుట మరియు పని చేయించుట. అంచనా వ్యయం: రూ. 36,54,78,311/-. బయానా/ బిడ్ సెక్యూరిటీ: రూ. 19,77,400/-. డాక్యుమెంట్ ధర: ఆన్‌లైన్ టెండరు డాక్యుమెంట్ ఉచితముగా డౌన్‌లోడ్ చేసుకోగలరు. పూర్తిచేయు కాలం: 09 నెలలు, బిడ్డింగ్ విధానం: రెండు ప్యాకెట్ల విధానం, ముగింపు తేది: 28.05.2024న 15.00 గం.వరకు

1) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు దయచేసి వెబ్‌సైట్ http://ireps.gov.in కు లాగిన్ కండి.
2) బిడ్డరు బిడ్ సెక్యూరిటీని IREPS.gov.in ద్వారా ఏర్పాటు చేయాలి లేదా భారతీయ షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్ నుండి బ్యాంక్ గ్యారెంటీ బాండ్ రూపంలో దాఖలు చేయాలి. బ్యాంక్ గ్యారెంటీ బాండ్ అనుబంధం-VII ప్రకారం ఉండాలి మరియు అది బిడ్ చెల్లుబాటు కాలం దాటిన 90 రోజుల కాలానికి చెల్లుబాటు ఉండాలి. డిమాండ్ డ్రాఫ్ట్, బ్యాంకర్స్ చెక్, డిపాజిట్ రిసీట్‌లు, FDR మొ. వాటి ద్వారా మ్యాన్యువల్ చెల్లింపు అనుమతించబడదు.
3) టెండరు దాఖలు చేయ కాలవ్యవధిలో అనగా టెండరు ముగింపుకు ముందస్తుగా పదిహేను రోజుల్లోగా టెండరుదారు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చెయ్యాలి. టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణ (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీచెయ్యబడును) కొరకు గమనించగలరు.

డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్(కన్‌స్ట్రక్షన్)-II, సికింద్రాబాద్ A0530

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http:// www.scr.indianrailways.gov.in దర్శించండి.

51% ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ ఇవ్వాలి

- సీపీఎస్ రద్దుచేసి ఓపీఎస్ అమలుచేయాలి
- పీఆర్సీ కమిటీతో భేటీలో టీఎన్జీవో నేతలు

బీఆర్కేభవన్‌లో పీఆర్సీ కమిటీ చైర్మన్ ఎన్ శివశంకర్, సభ్యుడు రామయ్యతో టీఎన్జీవో నేతలు

హైదరాబాద్, మే 6 (నమస్తే తెలంగాణ) : వేతన సవరణలో భాగంగా 51శాతం ఫిట్‌మెంట్‌తో నూతన పీఆర్సీని ప్రకటించాలని టీఎన్జీవో కేంద్రం సంఘం కోరింది. 2023 జూలై 1 నుంచి నూతన పీఆర్సీని అమలుచేయాలని, 33.67 శాతం కరువుభత్యంతో కలిపి అందజేయాలని విజ్ఞప్తి చేసింది. పీఆర్సీ కమిటీ ఆహ్వానం మేరకు టీఎన్జీవో కేంద్రం సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం సోమవారం బీఆర్కేభవన్‌లో పీఆర్సీ కమిటీ చైర్మన్ ఎన్ శివశంకర్, సభ్యుడు రామయ్యతో చర్చించింది. ఉద్యోగుల కనీసం వేతనం రూ. 35వేలు, గరిష్ఠ వేతనం రూ. 2,99,100గా ఖరారు చేయాలని టీఎన్జీవో నేతలు కోరారు. సీపీఎస్‌ను రద్దుచేసి, పాత పింఛను విధానం(ఓపీఎస్)ను కొనసాగించాలని విజ్ఞప్తిచేశారు. హెచ్ఆర్ఏ జీహెచ్ఎంసీలో 27శాతం, 2లక్షలకు పైగా జనాభా ఉన్న మున్సిపల్ కార్పొరేషన్లలో 18.5శాతం, 50వేల కంటే ఎక్కువగా ఉంటే 14శాతం, మిగతా ప్రాంతాల్లో 11.5శాతం చెల్లించాలని, ఆటోమెటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీంను 5,10,15,20,25 ఏండ్లకు ఇవ్వాలని, కనీస పెన్షన్‌ను రూ.9,500 నుంచి రూ. 17,500లకు పెంచాలని, రిటైర్మెంట్ గ్రాట్యుటీ రూ.116 లక్షల నుంచి రూ.24 లక్షలకు పెంచాలని కోరారు. ఉద్యోగులు, పెన్షనర్లు చనిపోతే దహనఖర్చుల కింద రూ. 75 వేలు ఇవ్వాలని, జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, సూపరింటెండెంట్ స్కేళ్లను ధరల ఆధారంగా పెంచాలని పలు ప్రతిపాదనలను పీఆర్సీ కమిటీ ముందుంచారు. ఈ భేటీలో టీఎన్జీవో కేంద్ర సంఘం అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయణగౌడ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎండీ ముజీబ్ హుస్సేని, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, కొండల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి ఉన్నారు.

రాజన్నసిరిసిల్ల జిల్లా వేములవాడలో ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న రైల్వే లైన్ భూనిర్వాసితులు

వైద్యసిబ్బందిపై దాడి హేయం

హైదరాబాద్, మే 6 (నమస్తే తెలంగాణ): కోరుట్ల ప్రభుత్వ దవాఖానలో వైద్యులు, సిబ్బందిపై రోగి బంధువులు దాడి చేయడంపై పలు వైద్య సంఘాలు, నర్సింగ్ అసోసియేషన్లు ఖండించాయి. హెల్త్ రిఫార్మ్స్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం కోరుట్ల దవాఖానను సందర్శించి వైద్యసిబ్బందిని పరామర్శించారు. ఈ నెల 8న 'చలో కోరుట్ల' నిర్వహించనున్నట్టు తెలిపారు. నిందితులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ వైద్యుల సంఘం డిమాండ్ చేసింది. మంగళవారం నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు టీజీజీడీఏ, ఈఎస్ఐ వైద్యుల సంఘాలు తెలిపాయి. ఇలాంటి ఘటనల వల్ల వైద్యులు, వైద్య సిబ్బంది ఆత్మస్థైర్యం దెబ్బతింటుందని తెలంగాణ నర్సెస్ అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరింది.

భూ నిర్వాసితులకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి

వేములవాడలో ప్లకార్డులతో నిరసన

వేములవాడ, మే 6: కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వేలైన్‌లో భూములు కోల్పోతున్న కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని నిర్వాసితులు డిమాండ్ చేశారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మున్నూరు కాపు నిత్యాన్న సత్రం వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. రాజన్న ఆలయానికి అర కిలోమీటర్ దూరంలో రైల్వేస్టేషన్ ఏర్పాటు, రైల్వే లైన్ పోతుండడంతో 178 ఎకరాల స్థలాన్ని అధికారులు సేకరిస్తురని చెప్పారు. ఎకరానికి రూ.34లక్షలు ఇస్తే తాము నష్టపోతామని వాపోయారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ ప్రధానికి, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

బడికి డుమ్మా కుదరదిక

మొదటిపేజీ తరువాయి...

రోజు నుంచే ఫేషియల్ రికగ్నిషన్ హాజరు విధానాన్ని అమలుచేయనున్నది. స్మార్ట్‌ఫోన్, ట్యాబ్‌లలో యాప్ ను ఇన్‌స్టాల్ చేసి, కెమెరా ఆధారంగా స్కాన్ చేయగానే హాజరు నమోదు చేయడం దీని ప్రత్యేకత. గతంలో టీచర్లకు నిరుడు 19,200 ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఇటీవలే 4జీ జియో సిమ్‌కార్డులను కూడా అందజేశారు. ఆయా సిమ్‌కార్డులను ట్యాబ్‌లలో యాక్టివేట్ చేయాలని ఆదేశాలిచ్చారు.

సంతకాలు పెట్టడం కుదరదిక..

ఒక విద్యార్థి ఒకట్రెండు రోజులు బడికి రాకపోతేనే ఎందుకురాలేదని అడిగే రోజులివి. కానీ ఇలా అడగాల్సిన కొంత మంది టీచర్లు ఇష్టానుసారంగా విధులకు డుమ్మా కొడుతున్నారు. నిరుడు జగిత్యాల జిల్లాలో ఓ టీచర్ ఏకంగా 20 ఏండ్ల పాటు విధులకు డుమ్మాకొట్టిన ఘటన వెలుగుచూసింది. ఇక 2021లో 153 మంది టీచర్లు ఏడాది నుంచి 8 ఏండ్లు పత్తాలేకుండా పోయినట్టు తెలిసింది. హైదరాబాద్‌లోని కొందరు టీచర్లు దుబాయ్, సౌదీ వంటి దేశాల్లో టీచర్లుగా పనిచేస్తున్నట్టు అధికారుల విచారణలో తేలినట్టు సమాచారం. ఇక మారుమూల ప్రాంతాల్లోని బడుల్లో ఇద్దరు టీచర్లు ఉంటే రోజుకు ఒకరు చొప్పున వంతులేసుకున్న ఘటనలు వెలుగుచూశాయి. తాజా హాజరు విధానంతో ఇలాంటి వాటికి చెక్‌పెట్టవచ్చని అధికారులు భావిస్తున్నట్టు తెలిసింది. టీచర్ల హాజరు నమోదుకు ఇంత కాలం రిజిస్టర్లు వాడేవారు. కొందరు టీచర్లు విధులకు హాజరుకాకున్న తాపీగా మరుసటి రోజు వచ్చి సంతకాలు పెట్టేవారు. కానిప్పుడు ఇలాంటివి ఈ విధానంతో కుదరడం కష్టమేనన్న స్పష్టంగా తెలుస్తున్నది.

అమలు ఇలా..

- స్కూళ్లకు అందజేసిన ట్యాబ్ / స్మార్ట్‌ఫోన్లల్లో ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం (ఎఫ్ ఆర్ఎస్)ను ఇన్‌స్టాల్ చేస్తారు.
- మొదట బడుల వారీగా టీచర్ల రిజిస్ట్రేషన్‌ను చేపడుతారు. ఇందులోభాగంగా వ్యక్తిగత చిత్రాలు (ఫొటోలను) యాప్‌లో లోడ్‌చేస్తారు.
- టీచర్ స్మార్ట్‌ఫోన్/ ట్యాబ్ కెమెరాను తెరిచి, స్కాన్ చేయగానే ఎఫ్ఆర్ఎస్ అప్లికేషన్, కాగ్నిటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగించి, డాటాబేస్‌లో ఉన్న చిత్రాలతో పోల్చుకుంటుంది.
- ఆయా ముఖాల (చిత్రాల) ఆధారంగా ఆ రోజు ఎంత మంది హాజరయ్యారో, ఎంత మంది గైర్హాజరయ్యారో అప్పటికప్పుడే తేల్చేస్తుంది.
- ఇది జియోగ్రాఫికల్ లోకేషన్ కూడా గ్రహిస్తుంది. టీచర్లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తుంది.

పురిటిలోనే పసికందు మృతి

- డాక్టర్ల నిర్లక్ష్యమే కారణమంటూ బాధితుల నిరసన

గద్వాల అర్బన్, మే 6: పురిటిలోనే పసికందు మృతి చెందిన ఘటన జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో చోటు చేసుకున్నది. బాధితుల కథనం మేరకు.. గట్టు మండలం బోయాలగూడెంకు చెందిన సుజాత పురిటి నొప్పులు రావడంతో సోమవారం ప్రభుత్వ దవాఖానకు తీసుకురాగా ప్రసవ సమయంలో పసికందు మృతి చెందింది. దీంతో బంధువులు వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ దవాఖాన ఎదుట నిరసన వ్యక్తం చేశారు. 'ఈ నెల 1న దవాఖానకు వస్తే ఇంకా నొప్పులు రాలేదు కదా.. ఇప్పుడే ఎందుకు వచ్చావ్.. స్కానింగ్ తీసుకుని రావాలి అని చెప్పి పంపించారు. మళ్లీ 3వ తేదీన వస్తే పట్టించుకోలేదు. ఇప్పుడు ప్రసవ సమయంలో మృతి చెందిందని చేతులు దులుపుకుంటున్నారు' అని వాపోయారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి దవాఖానకు చేరుకొని వైద్యులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. మహిళకు రక్తపోటు అధికంగా ఉండడడంతో పురిటిలోనే శిశువు మృతి చెందిందని దవాఖాన సూపరింటెండెంట్ కిశోర్ కుమార్ వెల్లడించారు.

జన్నారం చెత్తకుప్పలో దొరికిన పసిపాప

ఎవరిదీ 'పాప'ం

చెత్తకుప్పలో దొరికిన పసికందు

జన్నారం, మే 6: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం పొనకల్‌లోని శ్రీలంక కాలనీలోగల చెత్తకుప్పలో ఓ పసికందు కనిపించింది. సోమవారం సాయంత్రం 6 గంటలకు చెత్తకుప్పలో నుంచి పాప ఏడు